ఆంధ్రపత్రిక దినపత్రిక
చందా రేటు
దినపత్రిక — 0—18 పైసలు
(ఆదివారంనాడు వెలువడు పత్రికతోడా 18 పైసలే)

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరమునకు —	రు. 62—80	70—00
ఆరు మాసములకు—	రు. 31—40	35—00
మూడుమాసములకు—	రు. 16—20	18—00
1 మాసమునకు —	రు. 6—40	—

ఉదయం ...
విజయవాడ
సోమవారం
13 5—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

కంపోజిటరు : 61
పంచిక : 41
పుటలు : 4
: 18 పైసలు

ముజీబ్ ఢిల్లీ రాక: గంగా జలాల పంపిణీ పరివేష్టిత భూముల సమస్యపై చర్చలు

"మరి రెండేళ్లలో పేదలందరికి ఇళ్లు" అని అన్నారట శ్రీ భట్టచ!
"అయితే అంత తక్కువ మంది పేద ప్రజలున్నారన్నమాట ఆంధ్రలో!"

న్యూఢిల్లీ, మే 12 : భారతీయ నాయకులతో చర్చలు జరుపడానికి నేడిక్కడకు వచ్చిన బంగ్లాబంధు షేక్‌ముజిబుర్ రెహమాన్‌కు ఉత్సాహపూరితమైన స్వాగతం లభించింది.

భారత్, బంగ్లాదేశ్ మైత్రి సంబంధాలు పటిష్టం చేయడంలో బంగ్లాబంధు జరిపే చర్చలకు అత్యధిక ప్రాధాన్యం వుండగలదనుకుంటున్నారు.

ఎండతీవ్రంగా వున్నప్పటికీ అనేకమంది ప్రజలు ఢిల్లీ విమానాశ్రయంలోనూ, విమానాశ్రయం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు గల 14 కిలో మీటర్లు దారిపొడవునా చేరి బంగ్లాదేశ్ ప్రధానికి హర్షధ్వానాలతో స్వాగతం చెప్పారు. షేక్‌ముజిబ్ రెహమాన్ ప్రధాని ఇందిరాగాంధీతోపాటు కారులో రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళారు.

షేక్ విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ భారత ప్రజలకు ప్రభుత్వానికి బంగ్లాదేశ్ ప్రజల నుంచి ప్రభుత్వం నుంచి శుభాకాంక్షలను తీసుకొని వచ్చానన్నారు. మన ప్రజల మధ్య ప్రభుత్వాల మధ్య చాలా మంచి మైత్రీ సంబంధాలు వెలుగొని వున్నాయని మీకు తెలుసుకదా అని ఆయనఅన్నారు.

వంగబంధు బంగ్లాదేశ్ వైమానికదళ విమానంనుంచి క్రిందకు దిగగానే ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ మరికొంతమంది కేంద్రమంత్రులు వారికి అభివాదంచేసి స్వాగతం చెప్పారు.

త్రివిధబలాలనుమర్యాదించిన గౌరవవందనాన్ని షేక్ స్వీకరించారు.

షేక్ శుక్రవారపు ఆయుధ రోజులకాలం లోనూ రాష్ట్రపతి భవనంలో బస చేస్తారు. ఆయనవెంట వాణిజ్య మంత్రి ఖందేర్‌బస్తాన్ అహ్మద్, విదేశాంగమంత్రి డాక్టర్ కమాల్ హుస్సేన్, బంగ్లాదేశ్ ప్రజాశాంతి సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ నూరుల్ ఇస్లాం, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు షేక్ వెంట వచ్చారు.

ఉభయదేశాల ఆర్థిక సహకారం, గంగా జలాల పంపిణీ, మొదలయిన సమస్యలు ఉభయదేశాల నాయకుల మధ్య ప్రధానంగా చర్చకు రాగలవని ఆనుకుంటున్నారు.

గంగాజలాల పంపిణీ గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ గంగానదీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు ఆ నదీ జలాలు గరిష్టస్థాయిలో ఉపయోగపడడానికి అనువయిన వ్యూహాన్ని రూపొందించడమే ఈ సమస్యకు పరిష్కారమని అన్నారు. దీనిపై తాము సంతృప్తికరమయిన పరిష్కారానికి రాగలమని తాను ఆశిస్తున్నానని ఆమె అన్నారు.

సరిహద్దు గుర్తింపు గురించి పరివేష్టిత భూముల సమస్యల గురించి కూడా ఉభయుల మధ్య ఒక అవగాహన కుదిరే సూచనలు కన్పిస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో భారత్‌కు చెందిన పరివేష్టిత భూములు 120వరకు భారత్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన పరివేష్టిత భూములు 40 వరకూ వున్నాయి.

భారత్, బంగ్లాదేశ్ ప్రధానులు మధ్య చర్చలు ఈ సాయంకాలం ప్రారంభమవుతున్నాయి. రానున్న రెండు రోజుల్లోమొత్తం అయిదుసార్లు ఈ చర్చలు జరుగుతాయి.

శాసనసభ్యత్వానికి మహామాయాప్రసాద్ సిన్హా రాజీనామా

పట్నా, మే 12 : కాంగ్రెస్ శాసన సభ్యుడు, బిహార్ మాజీమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా తన శాసన సభ్యత్వానికి నేడు రాజీనామా యిచ్చారు.

శ్రీ సిన్హా సభాపతి శ్రీ హరినాథ్ మిశ్రాను ఆయన నివాసంలో కలుసుకొని తన రాజీనామా పత్రాన్ని స్వయంగా అందజేశారు.

రిజర్వు కానిస్టేబుల్ ఆత్మహత్య

కొత్తగూడెం, మే 12 : కొత్తగూడెం రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారంమీద విధి నిర్వహణలో వున్న రిజర్వు కానిస్టేబుల్ మహ్మద్ ఇద్రీస్ నిన్న స్నానంకాలం పాయఖానా దొడ్డిలో ఉరి పోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఒక ప్రయాణికుడు మూత్ర విసర్జనకోసం పాయఖానాకు వెళ్లినప్పుడు ఇద్రీస్ ఉరిపోసుకొని వుండడాన్ని చూసి పోలీసులకు తెలియజేశాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ.వి.)

ప్యాసింజరు బండిని పడగొట్టే యత్నం

మద్రాసు, మే 12 : విరుదునగర్—మనియాచి సెక్షన్‌లో నల్లి అనే ఒక చిన్న స్టేషన్ సమీపాన ఒక ప్యాసింజరు బండిని "విధ్వంసం" చేయడానికి ఈ తెల్లవారుజామున ప్రయత్నం జరిగినట్లు దక్షిణరైల్వే ప్రతినిధి ఒకరు నేడు యిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

నిన్న అర్ధరాత్రి అనంతరం కొద్ది సేపటికి షెన్‌కోట —మధురై ప్యాసింజరు బండి, ఆ స్టేషన్ సమీపంలో విధ్వంసకారులు రైలు మార్గానికి మధ్యలో వుంచిన ఒక స్తంభాన్ని ఢీ కొన్నది. అదృష్టవశాత్తు ఎవరూ గాయపడలేదు. ఇంజన్ ముందు వైపున్న జల్లెడ కొద్దిగా దెబ్బతిని ఉండ వచ్చు. పోలీసుశాఖకు చెందిన కుక్కలకోసం కబురు చేశారు. దర్యాప్తు కొనసాగుతోంది.

ఆ సెక్షన్‌కు సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఒక గేటు కావలామనిషి, రైలు బండివెళ్ళిపోయిన తరువాత గేటుతీస్తుండగా ఆతనిపై ఒక వ్యక్తి పదునైన ఆయుధంతో దాడి జరిపాడని, గేట్ కావలామనిషిని అస్పత్రిలో చేర్చారని రైల్వే ప్రతినిధి చెప్పారు.

బృందావన్ ఎక్స్‌ప్రెస్, తిరుపతి ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరణ

దక్షిణ రైల్వే బ్రాడ్‌గేజి సెక్షన్‌లోమద్రాస్—బెంగుళూరు బృందావన్ ఎక్స్‌ప్రెస్, తిరుపతి ఎక్స్‌ప్రెస్ బండ్లను రేపటి నుంచి పునరుద్ధరిస్తున్నారు.

మద్రాసు సెంట్రల్ స్టేషన్ నుండి మధ్యాహ్నంపూట బయలుదేరే బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ సమ్మెప్రారంభమైనప్పటి నుంచి కూడా నడుస్తూనే వుంది.

రేపు బృందావన్ ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరింపబడిన అనంతరం కూడా బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ నడుస్తుందని దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ వి. రామనాథన్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెల్పారు.

మద్రాసు—బొంబాయి దాదర్ ఎక్స్‌ప్రెస్ రేపటి నుంచి మధ్యాహ్నంకాక ఉదయం బయలుదేరుతుంది. ఈ మార్పు వల్ల మొదటి జట్టులో బృందావన్ ఎక్స్‌ప్రెస్, తిరుపతి ఎక్స్‌ప్రెస్, దాదర్ ఎక్స్‌ప్రెస్‌లను ఉదయంపూట నడుపగలుగుతారు. రెండవ జట్టులో బెంగుళూరు ఎక్స్‌ప్రెస్, కొచ్చిన్ పెయిల్, కోయంబత్తూరు—మెట్టుపాలయం స్పెషల్ మధ్యాహ్నం బయలుదేరుతాయి. మూడవ జట్టులో ఢిల్లీ జి. టి. ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్, హావురామెయిల్ రాత్రిపూట బయలుదేరుతాయి. దక్షిణరైల్వే బ్రాడ్‌గేజిలో దూరప్రాంతాలనుంచివచ్చే రైలు బండ్లు మద్రాసు సెంట్రల్‌కు ఆలస్యంగా చేరుకుంటున్నాయి.

నిన్న రావలసిన హావురామెయిల్ 25 గంటలు ఆలస్యంగా ఈ ఉదయం 6.30 గంటలకు మద్రాసు చేరుకున్నది.

నిన్న రావలసిన బృందావన్ ఎక్స్‌ప్రెస్, గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ జనతా కూడా నేడు వచ్చాయి.

మద్రాసు నగరం నుంచి శివారు ప్రాంతాలకు వెళ్లే విద్యుచ్ఛక్తి రైలు బండ్లు దాదాపు మామూలుగానే నడుస్తున్నాయి.

స్పైరన్‌ద్వారా విద్యుత్ వాడకం కంట్రోలు

మద్రాసు, మే 12: ఘ్రద్రాసునగరంలో విద్యుత్ వాడకం తగ్గించడానికిగాను లైట్లు, ఎయిర్‌కండిషనర్లు తగ్గించడానికి స్పైరన్ ద్వారా హెచ్చరిక ఏర్పాట్లు జరిగాయి.

రాత్రి 7.34 గం.టలకు స్పైరన్‌మోత అర నిముషం సేపు వినిపిస్తారు. అప్పుడు హోటళ్లు— అనువత్రులు మినహా మిగిలిన దుకాణాలు, వాణిజ్య సంస్థలు స్విచులు ఆఫ్ చేయవలసివుంటుంది. అలంకరణ దీపాలు, అడ్వర్‌టైజుమెంట్లు దీపాలు, పేరు బోర్డుల మీద వుండే విద్యుత్ దీపాలు కూడా తీసివేయవలసి వుంటుందని విద్యుత్ బోర్డు చెయిర్మన్ శ్రీ జి. రాజారావు ఒక ప్రకటన చేశారు. తమిళనాడులో 60 శాతం విద్యుత్ కోత నిన్నటినుంచి అమలులోకి వచ్చింది.

—:o:—

బిడ్డలతో సహా తల్లి ఆత్మహత్య

నాగర్‌కోయిల్, మే 12: 30సంవత్సరాల వయస్సు గల గృహిణి విషమిచ్చి తన ఇద్దరు పిల్లలను చంపుకొని తాను కూడా ఆత్మహత్య చేసుకున్నది. విషం తీసుకొనడానికి నిరాకరించిన మరొక బిడ్డ బ్రతికింది. ఈమె శిలాన్ని ధర్మశంకించి, గట్టిగా తిట్టడంతో ఆమె ఇలా చేసినట్లు చెప్పబడుతూవుంది.

తమిళనాడులో ఇప్పటికి 1578 మంది అరెస్ట్

మద్రాసు, మే 12 : రైల్వే సమ్మె సందర్భంగా నిన్నరాత్రి 10—30 గంటలవరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో మొత్తం 1578 మందిని అరెస్టుచేశారు.

అంతరంగిక భద్రత చట్టం క్రింద అరెస్టు చేయబడిన 28 మంది కూడా ఈ లెక్కలో చేరారు.

పంజాబ్, హర్యానాల నుంచి "గోధుమ స్పెషల్స్" ప్రయాణం

చండీగఢ్, మే 12 : పంజాబ్, హర్యానా నుంచి గోధుమ స్పెషల్ రైళ్లు సహా ఇతర ప్రాంతాలకుపోయేలాన్ని రైళ్లు నడిపించడానికి కార్యక్రమం ప్రకారం సమస్తున్నాయని రైల్వే అధికారులు నేడిక్కడ ప్రకటించారు.

రెండురాష్ట్రాలలో నడిపే రైళ్లు కూడా కార్యక్రమం ప్రకారం ప్రయాణం చేస్తున్నాయి.

కొత్త పార్టీ నియమావళి రచనకు సంఘం

న్యూఢిల్లీ, మే 12 : అన్నికంటే కొత్త రాజకీయపక్షంగా ఏర్పడాలని ఆంగీకరించిన ఏడు ప్రతిపక్షాలు కొత్తపార్టీ నియమావళిని కార్యక్రమాన్ని రూపొందించడానికి ఒక సంఘాన్ని నియమించాయి.

ఇందులో శ్రీయుతులు చరణ్‌సింగ్, రాజీరే, బిజూ పట్నాయక్, పీలూమోడీ, బలరాజ మదోక్, రావ్ సుభాగ్‌సింగ్, చౌధురి బాల్వారావ్ వున్నారు. కొత్తపార్టీలో చేరవలసిందిగా ఇతర పక్షాలను ఆహ్వానించి మాట్లాడేందుకు శ్రీయుతులు బిజూ పట్నాయక్, రాజనారాయన్, పీలూ మోడీలకు అధికారం యిచ్చారు.

కేరళమంత్రివర్గం రాజీనామా చేయాలన్నవాదం: శంకర్ దయాల్ శర్మ ఖండన

కొచిన్, మే 12 : కేరళలోని మిశ్రమ మంత్రివర్గం అధికారంలోనుంచి వైదొలగాలని కోరేవారు మొదట ఆ మంత్రివర్గానికి మెజారిటీ లేదని నిరూపించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్‌శర్మ నేడిక్కడ అన్నారు.

శాసన సభ్యుల సంతకాలు సేకరించినందుద్వారాను తదితరమయిన పద్ధతుల ద్వారాను ఈ పని చేయవచ్చునని ఆయన చెప్పారు. స్పష్టమయిన రుజువు అవసరం. రాజీనామా చేయాలని లేదా విశ్వాసం పొందడం కోసం శాసన సభను సమావేశ పరచాలని సమ్మెల్లి ఎవరూ ఒత్తిడి చేయలేరని ఆయన అన్నారు. మిశ్రమ ప్రభుత్వంలో కాంగ్రెస్ భాగస్వామి వక్కంగా వున్నది.

డాక్టర్ శర్మ ఢిల్లీ నుంచి రాగానే కొచిన్ విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడారు.

"రాష్ట్రంలో ప్రస్తుతం ఏలాంటి సంక్షోభం లేదు. బడ్జెట్ ఆమోదం జరిగింది. ఈ ప్రభుత్వానికి మెజారిటీ లేదని ఎవరయినా అనుకున్నట్లయితే ఆ సంగతిని చెప్పారు.

డాక్టర్ శర్మ ఆ తర్వాత రాష్ట్ర పార్టీ నాయకులతోను కాంగ్రెస్ శాసన సభాపక్షం సభ్యులతోనూ మంతనాలు జరిపారు.

నంబూదిరిపాద్ ప్రకటన

త్రివేంద్రం, మే 12 : కేరళలోని ప్రస్తుత మిశ్రమ మంత్రివర్గం రాజీనామాచేసి,ఎన్నికల్లో తిరిగి ప్రజల తీర్పును పొందాలని సి. పి. ఎం. నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేడుఇక్కడ కోరారు. మిశ్రమ ప్రభుత్వం రాజకీయ పునాది కదిలిపోయిందని ఆయన అన్నారు. మిశ్రమ ప్రభుత్వంలో భాగస్వామిపక్షమయిన ముస్లిం లీగ్ రెండుగా చీలిపోవడమే కాకుండా మరో భాగస్వామి పక్షమయిన సి. పి. ఐ. రాజకీయ మదింపులో మార్పు ప్రారంభమయినదని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలోఇందిరాగాంధి ప్రభుత్వంపై వచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని సి. పి. ఐ. బలపరిచినదని ఆయన ఈ సందర్భంలో చెప్పారు.

గోపాలన్ సూచన

కొచిన్, మే 12 : కేరళ మిశ్రమ మంత్రివర్గం రాజీనామాచేసి, ప్రజల తీర్పును పొందడానికి తిరిగి ఎన్నికలు నిర్వహించాలని లోక్‌సభలోని మార్క్సిస్టు పక్షం నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ కోరారు.

అర్హులు ముస్లింలీగ్ శాసనసభ్యులు మంత్రివర్గానికి మద్దతు ఉపసంహరించుకోవడంతో అధికారంలో వున్న బహుసంఘటన ప్రజా విశ్వాసాన్ని కోల్పోయినట్లేనని ఆయనఅన్నారు.

—:o:—

నాఫ్తా నిల్వలు అగ్నిపాలు

కలకత్తా, మే 12 : హావురా జిల్లాలోని మువుకి గ్రామంలోని ఇండియన్ ఆయిల్‌కార్పొరేషన్ ఆవరణలో పెద్ద అగ్నిప్రమాదం నిన్న మధ్యాహ్నం సంభవించింది. నాఫ్తాస్టోరేజి టాంకులకు నిప్పు అంటుకున్నదని, వాని మంటలను ఆర్పడానికి ఎనిమిది అగ్నిమాపక ఇంజనులు ప్రయత్నిస్తున్నవని కూడా వార్తలు వచ్చాయి.

—:o:—

జీతాలు తీసుకోని రైల్వేసిబ్బంది

హుబ్లి, మే 12 : ఇక్కడి పెద్ద మోటర్ గేజి రైల్వే వర్క్‌షాపులో నిన్నను జీతాలు చెల్లించేరోజు. సమ్మెచేస్తున్న సిబ్బందికివేతనాలు చెల్లించడానికి వీడిగా ఒక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారి ప్రకటించారు. అయితే ఇక్కడిసిబ్బంది జీతాలు తీసుకున్నసిబ్బంది సంఖ్య చాలా తక్కువని సాయంకాలానికి తెలియవచ్చింది.

—:o:—

గ్యాంగ్‌టాక్, మే 12 : భారత్—సిక్కిం సంబంధాలు ఇకముందు మరింతగా సన్నిహితం కాగలవని సిక్కిం చోగ్యాల్ కొత్త శాసన సభకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

800 కిలోల వెండి స్వాధీనం

హుబ్లి, మే 12 : బొంబాయి వైపు వెడుతున్న ఒకకారు నుంచి బెల్గాం పోలీసులు నిన్న సాయంత్రం దాదాపు రు. 10.25 లక్షలు విలువచేసే 800కిలోగ్రాములకుపైగా వెండి స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో ఇంతపెద్ద ఎత్తున వెండిపట్టుబడిన సందర్భాలు తక్కువ.

భారీ ఎత్తున వెండిని రవాణా చేసేప్రయత్నం జరుగుతున్నదని రాష్ట్ర పోలీసుల వద్ద నుంచి సమాచారం అందగానే ఒక కారు రాకపోకలను గూర్చి పెక్కు జిల్లాలలోని పోలీసులకు హెచ్చరిక చేశారు. ఆకారును బెల్గాంవద్ద అడ్డగించారు. అనుమానంపై వెండిని స్వాధీనం చేసుకున్నారు.

దిమ్మపరూపంలో ఉన్న ఈ వెండి దిగుమతి చేసుకొనబడిన ఒక కారులో రవాణా అవుతున్నది.

ఈ సందర్భంలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. దర్యాప్తు కొనసాగుతున్నదని పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ బి. ఎస్. గరుడాచార్ చెప్పారు.

ఏక కాలంలో 90 వివాహాలు

హుబ్లి, మే 12: నేడిక్కడ ఏకకాలంలో 90 వివాహాలు, 538 ఉపనయనాలు జరిగాయి.

స్థానిక సహస్వార్జున క్షత్రియ సమాజం వారు నిర్వహించిన సామూహిక వివాహ, ఉపనయన కార్యక్రమాలలో ఇదే పెద్దదని చెప్పబడుతోంది. వివాహాలకు, ఉపనయనాలకు అవసరమయిన వసతులను, బంధుమిత్రులకు భోజన వసతులను ఈ సమాజం ఉచితంగా కల్పిస్తోంది.

రాష్ట్రపతి ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, మే 12 : మసూరీలో ఆరు రోజులు విశ్రాంతి తీసుకుని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న రాజధానికి తిరిగి వచ్చారు.

ఐదవ ప్రణాళిక అంతానికి 250 లక్షల టన్నుల సిమెంటు

న్యూఢిల్లీ, మే 12: దేశంలో సిమెంటు ఉత్పత్తి 1937 లో 150 లక్షల టన్నులు దానిని అయిదవ ప్రణాళిక చివరకు 250 లక్షల టన్నులకు పెంచడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు, లోక్‌సభలో ప్రకటన జరిగింది.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె విరమణ: కార్యాచరణ మండలి ప్రకటన

న్యూఢిల్లీ, మే 12: ఈ నెల 10 వ తేదీన ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల, కార్మికుల నిరవధిక సమ్మెను నేటినుంచి విరమించినట్లు, ఈ ఉద్యోగి సంఘాల సమన్వయ కార్యాచరణమండలి నేడు ప్రకటించింది.

ఉద్యోగులు విధులకు హాజరు కావలసిందిగా మండలి విజ్ఞప్తి చేసింది.

కార్యాచరణమండలి నేడిక్కడ సమావేశమై సమ్మె ప్రారంభమైన తర్వాత వచ్చిన పరిణామాలను సమీక్షించి అంచనా వేసిన తర్వాత పై నిర్ణయానికి వచ్చింది.

కార్యాచరణ మండలికి చెందిన ఎనిమిది మంది నాయకులు ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

తమ సిబ్బంది సమస్యలపట్ల సానుకూల వైఖరి చేపట్టగలదని పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటించినదని ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగులు విధులకు హాజరైనప్పుడు వివిధ సాధింపు చర్యల ద్వారా సమస్యలను జటిలం చేయవలదని అధికారులకు ఆదేశాలివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

అరెస్టు అయిన వారినందరినీ బేషరతుగా విడుదల చేయాలని కోరారు.

ఎలాంటి షరతులు లేకుండా సంప్రతింపులను తిరిగి ప్రారంభించడం ద్వారా రైల్వే ఉద్యోగుల కోర్కెలను పరిష్కరించాలనికోరింది.

—:o:—

హైదరాబాదు డ్యూటీకి వచ్చిన ఉద్యోగులకు భోజన సదుపాయాలు

హైదరాబాద్, మే 12 : హైదరాబాదు సికింద్రాబాదు స్టేషన్లలోనూ, నగరంలోని తదితర స్టేషన్లలోనూ డ్యూటీకి హాజరవుతున్న విదేయులైన సిబ్బంది రైల్వేఖర్చుపై భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తున్నారు.

మొన్న సమ్మె ప్రారంభమైనప్పటినుంచి మామూలుగా తమ విధులకు హాజరవుతున్న చాలా మంది ఉద్యోగులు భోజనంకోసం తాము బయటకు వెడితే సమ్మెదారులు తమపై దాడిచేయవచ్చునని భయపడు తున్నందున వారి అభ్యర్థనపై ఈ సదుపాయాలు కల్పించబడినట్లు హైదరాబాదు స్టేషనులో ఈ ఉదయం విదితంచేశారు.

ఇళ్ళకువెళ్ళి తిరిగి డ్యూటీకి వచ్చేందుకు వీరికి పోలీసు రక్షణ కూడా కల్పించబడింది.

ముఖ్యమైన కార్యాలయాలలోన వర్క్‌షాప్‌లలోనూ, ఇతర కట్టడాల వద్ద డ్యూటీకి హాజరైన ఉద్యోగులకు దక్షిణ మధ్యరైల్వే గుర్తింపు కార్డులు కూడా జారీ చేసింది.

—:o:—

రాష్ట్రంనుంచి కొన్ని ప్రాంతాలకు మని ఆర్డర్లు తీసుకొనని స్థితి

హైదరాబాదు, మే 12: పశ్చిమ బెంగాల్ మధ్యప్రదేశ్, కేరళ, కాశ్మీర్‌లు మినహా దేశంలోని అన్ని ప్రాంతాలకు మని ఆర్డర్లు, రిజిస్టర్డ్ ఉత్తరాలను పోస్టాఫీసుల ద్వారా తిరిగి పంపవచ్చునని ఆంధ్ర సర్కిల్ పోస్టు మాస్టర్ జనరల్ నిన్న ప్రకటించారు. వి. పి. పి. లను ఇన్సూర్డ్ ఉత్తరాలను మాత్రం తీసుకోరు.

తూర్పు రైల్వేలో దౌర్జన్యకాండ

కలకత్తా, మే 12: తూర్పు రైల్వేలో ఇరువురు రైళ్ల రాకపోకలకు అవరోధం కలిగింది. గుంపుల దౌర్జన్యాలు, కొన్ని చోట్ల రైలు మార్గంలో పిష్‌ప్లేట్లు తొలగింపువల్ల ఈ ఇబ్బంది కలిగినట్లు చెబుతున్నారు. విదేయులైన పనివారిపై దౌర్జన్యాలు, బయటికి బలవంతంగా వచ్చేటట్లు చేయడం జరిగినట్లు కూడా వార్తలు వచ్చాయి.

తిరువేంద్రం, మే 12: కాలికట్ సిటీ కార్పొరేషన్ రద్దుకు, జిల్లా కలెక్టరుకు దాని పరిపాలనను అప్పగించడానికి కేరళమంత్రివర్గం నిర్ణయించింది.

బొంబాయిలో 48 మంది గార్డులసహా 200మందిఅరెస్ట్

బొంబాయి, మే 12 : ఉత్తర బొంబాయిలోని మలాడ్‌వద్ద ఈ తెల్లవారు జామున పోలీసులు 118 మోటర్‌మెన్, 84మందిగార్డులు సహా 200మందికిపైగా రైల్వే ఉద్యోగులను ప్రస్తుతానికి నిర్బంధంలోకి తీసుకున్నారు.

ఈ ఉద్యోగులు రైల్వే సమ్మె ప్రారంభమైనదని అగాయితూ ఒక భవనంలో కలుసుకున్నారు ఉంటూ ఉమ్మడిగానే నడుపబడుతున్న వంటశాలను వినియోగించుకుంటున్నారు.

ఈ ఉదయం 400 మంది జనం మధ్య బొంబాయిలోని మతుంగావద్దగల రైల్వేకాలనీ వద్దకు పూరేగింపు జరిపి, పనిలోచేరవలసిందని సమ్మె చేస్తున్న రైల్వే ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

తూర్పు రైల్వేలో దౌర్జన్యకాండ

కలకత్తా, మే 12: తూర్పు రైల్వేలో ఇరువురు రైళ్ల రాకపోకలకు అవరోధం కలిగింది. గుంపుల దౌర్జన్యాలు, కొన్ని చోట్ల రైలు మార్గంలో పిష్‌ప్లేట్లు తొలగింపువల్ల ఈ ఇబ్బంది కలిగినట్లు చెబుతున్నారు. విదేయులైన పనివారిపై దౌర్జన్యాలు, బయటికి బలవంతంగా వచ్చేటట్లు చేయడం జరిగినట్లు కూడా వార్తలు వచ్చాయి.

45 మంది ప్రయాణంచేసే ఎయిర్‌బస్

మద్రాసు, మే 12 : 300 మందికి పైగా ప్రయాణీకులను తీసుకువెళ్లగలిగిన యూరోపియన్ ఎయిర్‌బస్ ఒకటి సింగపూర్‌వెడుతూ ఈ మధ్యాహ్నం ఇక్కడి మీనంబాకం విమానాశ్రయంలో దిగింది.

ఇంధనం నింపుకొనడానికి ఇక్కడ ఆగిన ఈ విమానం ఆ తరువాత సింగపూర్‌మీదుగా ఆగ్నేయ ఆసియాకు, ఆస్ట్రేలియాకు బయలుదేరి వెళ్లింది.

ఈ విమానంలో 345 మంది ప్రయాణికులకు వసతిసౌకర్యాలు వున్నాయి. ఇంధనాన్ని పొదుపు చేయడానికి ఇది బాగా తోడ్పడుతుంది.

—:o:—

రాష్ట్రపతి జ్ఞాపకాలు: గ్రంథ పచురణ

ముస్సూరి, మే 12 : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి జ్ఞాపకాలను గ్రంథస్థం చేస్తున్నారు. 1906 నుంచి తమ ప్రజాజీవితానికి సంబంధించిన అంశాలు ఇందులో ఉండగలవని ఆయన చెప్పారు. వచ్చే ఏడాదిలో వాని ప్రచురణ జరుగుతుంది.

రాష్ట్రపతి ఇక్కడ ఆరు రోజులువిశ్రాంతి తీసుకున్నారు. నిన్నను ఇక్కడ నుంచి హరిద్వార్ మీదుగా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

దక్షిణ మధ్య రైల్వేలో 151 ప్రయాణీకుల రైళ్ళు, 297 సరకుల రైళ్ళు నడక

హైదరాబాద్, మే 12: దక్షిణమధ్య రైల్వేలో రైళ్ళ రాకపోకల విషయంలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడం జరిగిందని రైల్వే ప్రతినిధి నేడిక్కడ చెప్పారు.

మెయిల్స్, ఎక్స్‌ప్రెసులు సహా 151 ప్రయాణికుల రైళ్ళను ఈ మండలంలోని బ్రాడ్‌గేజి, మీటర్‌గేజి మార్గాలలో నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.

రాష్ట్ర రాజధానికి, విజయవాడకు మధ్య గోల్కొండ ఎక్స్‌ప్రెస్ నిన్న నిండుగా ప్రయాణికులతో నడిచింది. దూర ప్రాంతపు రైళ్ళలో 75 శాతం నుంచి 90 శాతం వరకు ప్రయాణికులు వుంటున్నారు.

దక్షిణ ఎక్స్‌ప్రెస్ కేంద్ర రైల్వే మండలంలో వుండగా పెక్కు గంటలు ఆలస్యంగా నడిచింది. అయితే దక్షిణ రైల్వే మండలంలో ప్రవేశించి సికింద్రాబాద్ చేరుకొనే సరికి ఆ రైలు ఆలస్యం కాలం రెండు గంటలకు తగ్గి పోయింది. భింగుళూరు— హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ అయిదు గంటలు ఆలస్యంగా వచ్చింది. పూణే —హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, జనతాఎక్స్‌ప్రెస్ నిర్ణీత కార్యక్రమం ప్రకారం నడుస్తున్నాయి. జంట నగరాలలోని శివారు రైళ్ళు కూడా షెడ్యూలు ప్రకారం ప్రయాణం చేస్తున్నాయి. దక్షిణ మధ్య రైల్వేలోని బ్రాడ్‌గేజి, మీటర్‌గేజి మార్గాలలో నిన్న 297 సరకుల రైళ్ళు నడిచాయని రైల్వే ప్రతినిధి అన్నారు.

గూడూరుపద్ద దక్షిణమధ్య రైల్వే నుంచి దక్షిణరైల్వేకు, దక్షిణరైల్వే నుంచి దక్షిణ మధ్య రైల్వేకు మొత్తం 1600 వ్యాగన్లు గల 22 సరకుల రైళ్లు మార్పిడి జరిగిందని ఆయన చెప్పారు. వాల్తేరు వద్ద 800 వ్యాగన్లు గల 14 సరకుల రైళ్ళు మార్పిడి జరిగిందన్నారు. వివిధ కేంద్రాలలో నిన్న 1500 వ్యాగన్లకు సరకులు ఎక్కించడం జరిగిందని ఆయన చెప్పారు.

సిబ్బంది హాజరు పరిస్థితి చాలా ప్రోత్సాహకరంగా వున్నదని ఆయన అన్నారు. సోలా పూర్ డివిజన్‌లో 99 శాతం, హుబ్లి డివిజన్‌లో 95 శాతం, సికింద్రాబాద్ డివిజన్‌లో 90 శాతం హాజరయినారన్నారు. విజయవాడ డివిజన్‌లో పరిస్థితి అంతగా మెరుగు పడలేదని 65 శాతం సిబ్బంది మాత్రమే విధులకు హాజరయినారని ఆయన తెలిపారు.

బందరు నుంచి వచ్చిన పి. టి. ఐ. వార్త ప్రకారం అక్కడ 164 మంది రైల్వే ఉద్యోగులలోను 39 మంది మాత్రమే నేడు పనులకు వచ్చారు. నేటి తెల్లవారు జామున ఒక రైలు మాత్రం అక్కడనుంచి గుంటూరు బయల్దేరి వెళ్ళింది.

22 మంది బర్తరఫ్

కార్మికులను సమ్మె చేయవలసిందిగా ప్రోత్సహిస్తున్నందుకు నిన్న 22 మంది రైల్వే ఉద్యోగులను బర్తరఫ్ చ

విజయవాడ డివిజన్‌లో రైల్వే పరిస్థితి మెరుగు

విజయవాడ, మే 12 : విజయవాడ డివిజన్‌లో గూడ్సు రైళ్లరాకపోకలు గణనీయంగా మెరుగుపడినట్లు డివిజనల్ రైల్వే అధికారులు తెలియజేశారు.

డివిజన్‌లో నేడు 75 గూడ్సు రైళ్లను నడుపవలసినట్లు డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ టి. సి. శ్రీనివాస్ నేడు విలేఖరులకు చెప్పారు. డివిజనల్ కార్యాలయాలకు నేడు వెలువడిన దినం. కాగా మిగతా శాఖలలో సిబ్బంది కొరత నేడు మెరుగుపడినప్పటికీ ఆయనన్నారు దూరప్రాంతపు రైళ్లన్నీ కూడా పలుగంటలు ఆలస్యంగా అయినప్పటికీ ఈ డివిజన్‌గుండా వెడుతున్నాయని ఆయన తెలిపారు.

ఢిల్లీ వెళ్లే గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ మద్రాసునుండి ఆరుగంటలు ఆలస్యంగా నేటి ఉదయం 9 గంటలకు ఇక్కడవచ్చి గంటతర్వాత బయల్దేరి వెళ్లింది. మద్రాసుహావుర మెయిల్ అయిదుగంటలు ఆలస్యంగా వచ్చి వెళ్లింది. రెండురైళ్లలోను మామూలు సంఖ్యలో ప్రయాణికులు వున్నారు.

రాత్రి 7—55 గంటలకు రావలసిన హావుర మద్రాసుమెయిల్, తెల్లవారు జామున 2—15 గంటలకు రావలసిన ఢిల్లీ—మద్రాసు జి. టి. ఎక్స్‌ప్రెస్ నేటి మధ్యాహ్నం వరకు ఇక్కడకు రాలేదు.

—:o:—

ఆకాశవాణిపై బొంబాయి హైకోర్టులో రిట్ తోసివేత

బొంబాయి, మే 12 : రైల్వే సిబ్బంది సమ్మె గురించి ఆకాశవాణి తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నదని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ మధు మెహతా బొంబాయి హైకోర్టులో నిన్నారిట్ పిటిషన్‌దాఖలుచేశారు.

హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జస్టిస్ ఎస్. ఎస్. పంటూర్కర్ దీన్ని నిరాకరించారు.

ఆకాశవాణి బొంబాయి కేంద్రం డైరక్టరు పైనా, కేంద్ర ప్రభుత్వంపైనా ఈ రిట్ పిటిషన్‌దాఖలు చేయబడింది. బొంబాయిలో రైళ్లరాక పోకల గురించి తప్పుడు వార్తలు, ప్రకటనలు జారీ చేస్తున్నారని ఈ విధంగా ప్రజలను మెహతా తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

న్యాయమూర్తి ఈ పిటిషన్‌ను త్రోసి పుచ్చుతూ, ఇలాంటి వాటిలో కోర్టు జోక్యం చేసుకోరాదని దరఖాస్తుదారుడు ఇతరమార్గాలు అనుసరించవచ్చునని చెప్పారు.

గయలో కాంగ్రెసు కార్యాలయంపై దాడి

గయ, మే 12: నేటి మధ్యాహ్నం ఇక్కడ జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యాలయంపై కొందరు యువకులు దాడి చేసి ధ్వంసం చేశారు.

వీరు ప్రధానమంత్రి ఫోటోనుచించివేశారు. కాంగ్రెసు పతాకాన్ని తగలబెట్టారు. పోలీసులు రాగా దుండగులు పారిపోయారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

దేవాదాయమంత్రి పర్యటన కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 12: రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి రాజాసాగి సూర్యనారాయణరాజు మే 13 వ తేదీ సాయంత్రం కారులో బయలుదేరి కర్నూలు వెళతారు.

తాళ్ళపాక, రాజంపేట, హిందూపురం, గిద్దలూరు, మార్కాపూర్, మహానంది, నంద్యాల, పాణ్యంలలో పర్యటించి 18 వ తేదీ హైదరాబాద్ చేరుకుంటారు.

ఒంటి పకోట డివిజన్‌లో బొగ్గు నిల్వలు

కొచిన్, మే 12: దక్షిణరైల్వేలోని ఒంటి కోట డివిజన్‌లో తగినంత బొగ్గు నిల్వ వున్నదని అధికార ప్రతినిధి నేడిక్కడ అన్నారు.

అటవీశాఖ అధికార్లపై బీడీ కంట్రాక్టర్ల ఘెరావో

భద్రాచలం, మే 12 : భద్రాచలం తాలూకా అల్లిగూడెం వద్ద సబ్‌డివిజనల్ ఫారెస్టు అధికారిని, ఫారెస్టు రేంజి అధికారిని, మరికొంతమందిని బీడీఆకు కంట్రాక్టరులు, గిరిజనులు ఘెరావోచేశారు. వెంబడించుకున్నారు. కూడా.

గ్రామస్థులతో లాలాపోలాలు బీడీఆకు సేకరణ చెక్కలు కంట్రాక్టరులు తప్పుగా చూపుతున్నారట. ఇందువల్ల ప్రభుత్వానికి అయిదులక్షల రూపాయలు రాయల్టీ నష్టం వచ్చింది. అధికారులు జరుపవలసిందిగా ఫారెస్టు కన్సర్వేటరు ఉత్తర్వు చేశారు. అందుతో వారు తెచ్చి పై విధంగా చేశారట. రివాల్వరును గాలిలోకి పేల్చి ఫారెస్టు రేంజి అధికారి తప్పించుకున్నాడు. పోలీసులకు సమాచారం చెప్పాడు. పోలీసులు హుటాహుటిని అక్కడకు వెళ్ళి మిగిలిన వారిని కాపాడారు. మొత్తంవరకు 18 మందిని అరెస్టు చేశారు.

ధరల పెరుగుదల నిరోధానికి కొత్త చర్యలు: ప్రణాళికాసంఘం సూచన

న్యూఢిల్లీ, మే 12 : ధరల పెరుగుదల అరికట్టడానికి కొత్తచర్యలను రూపొందించాలని ప్రణాళికా సంఘం నిన్న నిశ్చయించింది. ఈ సంఘం ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షతను సమావేశమైంది.

సమావేశం జరిగిన మూడున్నర గంటల లోను హెచ్చుభాగం ద్రవ్యోల్బణం గురించి చర్చ జరిగింది. ప్రధానమంత్రి నూట్లాడుతూ ధరల పెరుగుదల సమస్యను పరిష్కరించవలసిన అవసరాన్ని వివరిస్తూ, అవసరమైతే కొత్తపద్ధతుల ద్వారా నీటిని అరికట్టాలన్నారు.

ద్రవ్యోల్బణ బత్తిడులను అదుపులోనికి తేవడానికి ఆర్థిక విధానాలు మరో అన్ని రంగాలలోను నిర్దుష్ట కార్యక్రమాలను వీలైనంత శీఘ్రంగా అమలు చేయాలని ప్రణాళికా సంఘాన్ని ఆర్థిక శాఖను ఈ సమావేశం ఆదేశించింది. ఈ ప్రతిపాదనలను మంత్రి వర్గం చర్చించవచ్చు.

జనప ప్రణాళిక ముసాయిదాను భారం చేయడాన్ని గురించి నేటి సమావేశంలో చర్చించలేదని, ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొనడం తక్షణ సమస్యలలో ఒకటనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ధరల పెరుగుదల దృష్ట్యాను అంతర్జాతీయ ఆర్థిక పరిణామాల దృష్ట్యాను ప్రణాళికా సంఘం 5 వ ప్రణాళికా ముసాయిదాను సమీక్షిస్తున్నదని, ప్రణాళికకు తిరోదకాలు ఇచ్చే ప్రశ్న లేదనీ ఆయన విలేఖరులతో చెప్పారు. ఈ పరిశీలన ఎంగిరి డడానికి కాలవ్యవధిని నిర్ణయించడం గాని జాతీయాభివృద్ధి మండలి సమావేశాన్ని ఏర్పాటు చేసే విషయంగాని నేడు చర్చకురాలేదు.

విద్యుచ్ఛక్తి, ఎరువులు, ఉక్కురంగాలలో కార్యక్రమాలను కేంద్ర మంత్రిత్వ శాఖలు అడుగుగా కోరిన నిధులు 74—75 వార్షిక ప్రణాళిక మొత్తం పెట్టుబడికి లోబడి ఉండాలని కూడా నేటి సమావేశం నిశ్చయించింది.

విశాఖలో ప్రేలుడు : ఒకని మృతి

విశాఖపట్టణం, మే 12 : పక్కటలను ప్రేల్చి పోందుకు ఉపయోగించే ప్రేలుడు పదార్థాన్ని మొత్తి ఇక్కడ తయారు చేస్తుండగా ప్రేలుడు సంభవించి, ఒకవ్యక్తి అక్కడి కక్కడే మరణించాడు. మరొక వ్యక్తికి రాళ్ళు, నేలలు తెగిపోయాయి. ఒక బాలుడు స్వల్పంగా గాయపడ్డాడు.

రాళ్ళు, చేతులు తెగిపోయిన వ్యక్తి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది. స్వల్పంగా గాయపడిన బాలునకు ఆస్పత్రిలో చికిత్సచేసి, పంపివేశారు. (స్వ.ని.)

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పునర్వ్యవస్థీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 12 : ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థను ఈ క్రింది వారితో పునర్వ్యవస్థీకరించినట్లు గెజెట్ ప్రకటన తెలుపింది.

శ్రీ పి. నరసింగరావు (అధ్యక్షుడు), శ్రీ జగీర్‌సింగ్ (ఉపాధ్యక్షుడు, జనరల్ మేనేజర్), శ్రీ ఎస్. వి. గిరి (ప్రభుత్వ ఆర్థిక శాఖ ఉప కార్యదర్శి, సభ్యుడు), శ్రీ కె. కృష్ణమోహనరావు (రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీరు, సభ్యుడు), శ్రీ పి. సాంబశివరాజు (ఎం. ఎల్. ఎ. సభ్యుడు), శ్రీ సి. దాసు (ఎం. ఎల్. ఎ., సభ్యుడు.) వీరుగాక రైల్వే మంత్రిత్వశాఖ నుండి ఇద్దరు, రాష్ట్ర అంతరంగిక శాఖ (రవాణా విభాగం) సంయుక్త కార్యదర్శి సభ్యులుగా ఉంటారు.

డాక్టరు కబుర్లు

డయాబెటిస్ 2

గత వారంలో డయాబెటిస్ రావటానికి గల కారణాలను గురించి తెలుసుకొన్నాము.

రోగ లక్షణాలు :

మూత్రంలో గ్లూకోజు ఉండటం. ఇది తరచూ కనబడేలక్షణం. రక్తంలో 180మి.గ్రా. లకు మించి గ్లూకోజు చేరినప్పుడు మూత్రంలో కనబడటం, సహజం. దీనిని రీనల్ థ్రెషోల్డ్ అంటారు.

మూత్రం ఎక్కువ సార్లు విసర్జించటం:— మూత్రంలో గ్లూకోజు ఎక్కువగా వున్నప్పుడు మూత్రపిండములలో నుంచి తిరిగి నీరు రక్తంలో కలవటం తగ్గి ఎక్కువ సార్లు మూత్ర విసర్జన జరుగుతుంది.

కొవ్వు వుపయోగంలో మార్పులు :

గ్లూకోజు మారకం తగ్గినందు వల్ల శరీరం కొవ్వు పదార్థములను ఎక్కువగా విభజిస్తుంది. ఇలా జరగటం వల్ల అసిటో అసిటిక్ ఆసిడ్, అసిటోన్ ఎక్కువగా ఉత్పత్తి అయి మూత్రంలో విసర్జింపబడుతాయి.

పోటీనులు :

మూత్రంలోఎక్కువగ గ్లూకోజుపోవటం వల్ల—ప్రోటీనుల నుంచి గ్లూకోజు ఉత్పత్తి ఎక్కువగా జరగటం వల్ల ప్రోటీనుల సూచ్య పనితనం తగ్గుతుంది. ఇలా జరగటం వల్ల పెరుగుదల, శక్తి క్షీణిస్తాయి.

డయాబెటిస్‌లో రకాలు :

చిన్న వయస్సులకు వచ్చే రోగాన్ని — జువెనైల్ డయాబెటిస్ అంటారు. ఇలా రావటం 40 సం.ల లోపు జరుగుతుంది. ఇలా వచ్చినవారు చాలా సన్నగా నుండటం కనబడుతుంది. వెంట్రుకలు రాలిపోవటం — శరీరం భారీగా వున్న వారికి గిలవాలం చెప్పిన ఇతర కారణాలు వున్న వారికి జరుగుతుంది.

ఇలా వయస్సు పైబడిన వారికి ఊబకాయం వచ్చినప్పుడు మూత్రంలో గ్లూకోజు కనబడటం సర్వ సాధారణం, దృష్టి హెచ్చుతగ్గులు, రక్తనాళముల బిగుతుగా ఎరిగా లేకపోవటం, నరాలు లాగటం, తిరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గటం, బలం తగ్గటం, ఎక్కువ దాహము, తరచూ మూత్రవిసర్జన, నోరు ఎండి పోవటం, జలుపు తగ్గటం, తరిరంలో దురదలు (ఎక్కువగా జననేంద్రియాలలో), కడుపు నొప్పి, వాంతులు — తరచూ కనబడే లక్షణాలు.

రోగ నిర్ణయం :

చర్మం పొడిగా వుండటం, నాలుక నిండి పోయి వుండటం, ఉపిరి ఆడనివ్వనుడు తీపి వాసన కొందరిలో కనబడతాయి.

మూత్ర పరిశోధన వల్ల రోగ నిర్ణయం చాలా సులువుగా జరుగుతుంది.

అయితే మూత్రంలో గ్లూకోజు లేక పోయినా డయాబెటిస్ వుండటం జరుగవచ్చును. ఈ పరీక్ష వల్ల తెలుసుకోలేము. గ్లూకోజు టాలరెన్సు టెస్టు, ఫాస్టింగ్, పోస్ట్‌ప్రాండియల్ బ్లడ్ షుగర్ టెస్టులు, జి. టి. టి.— మొదలగు పరీక్షలు చేయటం ద్వారా రోగ నిర్ణయం చెయ్యవచ్చును.

రోగ నిర్ధారణ జరిగిన తర్వాత కూడా తరచూ ఈ పరీక్షలు చేయించుకోవటం అవసరం.

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

తాళులు

శ్రీమతి గాంధిగారి కర్తవ్యం

అయ్యా, క్రిందటిసారి జరిగిన ఎన్నికలలో పోటీచేసి బహుతక్కువ వోట్లతో వోడిపోయిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని ఈ సారయినా శ్రీమతి గాంధిగారు, కాంగ్రెసు అభ్యర్థిగా నిలబెట్టటం అవసరం.

ఎస్. నరసింగరావు, ప్రెసిడెంటు, మండలి కాంగ్రెసు కమిటీ, వెలుగోడు, కర్నూలు జిల్లా.

శకము మార్పు

అయ్యా, మీ ఆంధ్రపత్రికలో రెండవ పుటలో తెలుగు సంవత్సరము, మాసము, తిథి వేయుచున్నారు. చాలా సంతోషకరమగు విషయము. క్రీస్తు శకమును వదలి సరము శ్రీకృష్ణ శకమును ఆశ్రయించి అనుసరించవలెనని నా ఆశయము. మనము ప్రస్తుతము 5075 కలియుగ సంవత్సరములో నున్నాము. శ్రీకృష్ణ నిర్యాణముతో కలియుగము ప్రారంభమయినదన్న విషయము జగద్విదితమే. అందుచే మీరు వేయు సంవత్సర మాస తిథులతోబాటు "శ్రీకృష్ణ శకము 5075" అని కూడా వేసినచో గీతా ప్రవక్త అయిన శ్రీకృష్ణ భగవానుని నిత్యము సంస్మరించుకొనుటకును, బహుళ ప్రచారమందుగల "గీత" 5075 సంవత్సరముల క్రితం శ్రీకృష్ణ భగవానునిచే ప్రకటింపబడినదని కూడా జనులకు బోధించిన వారగుదురు.

బి. వి. సుబ్బారాయుడు, తహసీలుదారు, స్టువార్టు పేట, పిఠాపురం.

తెలుగు వ్యవహారికంలోనా?

అయ్యా, ఈ మధ్య మన పత్రిక లేఖల శీర్షికలో వ్యావహారికభాషనివేదికను గూర్చిన రెండు లేఖలనీ చదవడం తటస్థించినది. అందున్నే నా భావాన్ని ప్రకటించగల సాహసంకాదనుకుంటాను. అసలు విషయం మేమంటే, నిశ్చవిద్యాలయాలలో, ప్రత్యేకంగా తెలుగుభాష బోధిస్తున్నామనుకుంటూ, వ్యావహారికాన్ని బోధించడం నిరర్థకమనీ, అందుకోసమని విద్యార్థులకు మరో భారంగా తయారయిన, వారి అమూల్యమైన అభిమాన విషయగ్రహణకు భారంగా తయారు కాగల 'తెలుగు' అనే ప్రత్యేక పాట్యాంశాన్ని తొలగించడం, ప్రగతిశీల చర్య కాగలదని అనుకున్నాను.

కోటపాటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి, కర్షకమహాజన, జూపూడి.

అవకతవకలు కావా ?

అయ్యా, తెలుగు వ్యావహారిక భాషా నివేదిక లోని అవకతవకలను గూర్చి 15.4.74 ఆంధ్రపత్రికలో శ్రీ పులిచెర్ల వెలిబుచ్చిన అభిప్రాయాలపై తన తీవ్ర విమర్శను వెలువరిస్తూ శ్రీ లక్ష్మణరెడ్డిగారి లేఖ ఈ రోజు అనగా 28—4—74 ఆంధ్ర పత్రికలో చదివిన తరువాత ఆంధ్రోపన్యాసకునిగా నా అభిప్రాయాలు, అనుభవాలు వ్రాయడం సమంజసమని పిస్తోంది.

ప్రారంభంలో పురిపండా అప్పలస్వామి ప్రభృతుల నివేదిక అనడం సమంజసం కాదన్నారు. కాని యీ నివేదిక పురిపండా వారి నివేదికయే భంగ్యంతరంగా భావిస్తే ఎందుకంటే కమిటీ నిర్మాణానికి, నిర్ణయాలకు వారు సూత్రధారులు కనుక. అసలు మొదట తీర్మానాన్ని విశ్వవిద్యాలయ సభలో ప్రతిపాదించింది వారేగదా! నేడు మిగిలిన వ్యావహారికభాషావాద పితామహులలో వారొకరు. అటువంటి సందర్భంలో వారి నివేదిక అసడం వారికి గౌరవ పెడకంగాడా. బప్పుకాకపోవచ్చునేమోకాని తప్పుమాత్రం కాదు. అసలు కమిటీ నిర్మాణంలోనే అవకతవక ఉందని నేనంటాను. ఏకమిటీ నిర్మాణమైనా ఉభయ వాదాలను ప్రతిబింబించేదిగా వుంటుంది. కాని ఈ కమిటీలో కనీసం తటస్థవాదులను గూడ నియమించలేదు. అదే వారి ఏకపక్ష నిర్ణయాన్ని వ్యక్తంచేసి, వారి వాదానికి దారి సుగమమైంది. ఇప్పటికైనా కళాశాలలలో అభిప్రాయ సేకరణ జరిపితే వ్యావహారిక వాదం నిలుస్తుందని నేను అనుకోను.

నివేదికలో మరో అవకతవకయేమిటంటే, గ్రాంథిక భాషలో వ్రాయడం వల్లనే విద్యార్థులన్నివిధాలుగా చేస్తున్నారట. ప్రామాణికము, సమర్థము అయిన ఆ భాషలోనే విద్యార్థులన్ని తప్పులు చేస్తే, అప్రామాణికము, నిత్యపరిణామ శీలము అయిన వ్యావహారికంలో విద్యార్థులెన్ని తప్పులు చేస్తారో అనూహ్యము. సమగ్ర వ్యాకరణంలేని వ్యావహారిక భాషలో ఫలానిది తప్పు అని గూడ నిర్ణయించలేంగదా?

శ్రీ పులిచెర్ల లేఖలోని అసలు అంశాన్ని వదిలేశారు రెడ్డిగారు. వారికి జవాబు స్ఫురించి వుండదుమరి. రోగిన ఆంధ్ర పత్రికలో వ్యావహారిక భాషను ఖండిస్తూ వారు వ్రాసిన వివరణను మరుగు పరచి ఆ నివేదికలో శ్రీ పులిచెర్ల శం విషయాన్ని గూర్చి వ్యాసాన్ని వ్రాశారు అనడం అవకతవకగదా? ఆ నివేదికలో అలా వ్రాశారంటే సమర్థిస్తూ వ్రాశారు అనే భ్రమ ప్రజలలో కలగదా! కనీసం ఖండిస్తూ వ్రాశారు అనకూడదా! అలా అంటే వారి వాదానికి భంగం గదా! అందుకని పెడమార్గం పెట్టింపితిగా పులిచెర్లవారి వ్యాసాన్ని ఉటంకించారు నివేదిక వారు. రెడ్డిగారి మనసు నివేదికలోని అవకతవకలను అంగీకరించినట్లే!

నివేదికను అన్ని కాలేజీలకు పంపారు అన్నారు మిత్రులు రెడ్డిగారు. నాకు ఆ నివేదికను సంపాదించడం కృతార్థమైన అయింది. అన్ని కాలేజీలు ఆ నివేదిక అందలేదని, 'కొద్ది మందికి మాత్రం' కు మాత్రం అందిందని అవసరమైతే నిరూపించగలను. ఇది మరో అవకతవక.

ఆరుగురా ఒక మనవి. రెడ్డిగారికలేమో తీవ్ర వాదిని కాను. మాతృభాషా బోధన అనే సమస్యలో గూడ్సు యీ రోజులలో ఉన్న కొద్ది పాటి ప్రాచీన సాహితీ చైతన్యాన్ని విద్యార్థులలో పంపి, సాహిత్యహింసావలోకనం చేయు పద్ధతి, గ్రాంథిక వ్యావహారిక భాషాసమస్యలలో సరళ శబ్దాలను, యిరువైపు సరిస్థితిని కొనసాగించమని ప్రార్థిస్తాను.

"పన్యా సాసాహితీ విద్యా భావార్థ సదనాదిని
అభ్యతిరుత్కాటాత్మేణ భవతాంతి వాహిని"

"సుబంధు" ప్రణాళికలోనుండి, జీవం పిడ్డారెడ్డి లండ్ బ్యోతకవాళ్ళు, ఖమ్మం.

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. సప్తమి : 1974 వ సం. మే 13 సోమవారం సోమ : బ. సప్తమి : రా. 1.50, ప్రదోషం : రా. 2.09, వర్జ్యం: లేదు.

1974 వ సం. మే 14 మంగళవారం మంగ : బ. అష్టమి : తె. 4.01 ధనిష్ఠ : తె. 4.53, వర్జ్యం : ఉ. 6.36 మొదలు 8.23 వరకు.

"మొఘల్ రాజకుమార్"

అక్కరు పాడుపని కుమారుడు సలీమ్ ఒక పేద కాంత అనార్కలిని ప్రేమించాడు. ఈ బాంధవ్యాన్ని తండ్రి త్రుంచి వెయ్యడానికి ప్రయత్నిస్తాడు. అయినా సలీమ్ ఆమెనే ఆరాధించాడు. సమాధికి వెళ్ళి తల బాదుకొన్నాడు. అట్టి అమర ప్రేమికులే అనార్కలీ సలీమ్.

అలాంటి అన్యోన్యానురాగ మహనీయులైన ప్రేమికులకు సంబంధించిన ప్రేమకథే జగపతి పిక్చర్స్‌వారి "మంచి మనుషులు" పక్షచిత్రం. శోభన్‌బాబు సలీమునగా, మంజుల అనార్కలిగా నవ్వు జగత్తులో విహరించే దృశ్యాన్ని మంచిమనుషులు చిత్రంలో జోస్తుంటారు. సలీమ్ చేసంలో శోభన్ ఎంత మంచిదాగా, అందంగా వున్నాడో చూశారా? ఈ చిత్రానికి వి. బి. రాజేంద్రప్రసాద్ నిర్మాత, దర్శకుడు.

చిత్రసమీక్ష :

నీడలేని ఆడది

కష్టపడుటాలెరుగని విద్యార్థి జీవితం నుంచి యదార్థ జీవితంలోకి అడుగిడి, ఇరువిలాసానికి, సామాజిక పరిస్థితులు ప్రభావానికి బలియయిన ప్రేమికులగాథ ఇది. చిత్రంలో నాయికపాత్ర ధారిణి ప్రభ. కొత్తనటి అయినా పేర్పులో నిటంపింది. అక్కడక్కడ డైలాగ్సుదెలివరీలో కొంతనాటకఛాయ్లు కనిపించినా, నరసింహరాజు, సుధీర్, వరప్రసాద్, మిత్రా, సీతాలత, రమాదేవి వంటి ఇతర నూతన నటీనటులుకూడా పాత్రోచితంగా నటించారు. సత్యం సమకూర్చిన సంగీతం, శాస్త్రీమన్‌కలర్‌లోఅవుట్ డోర్‌దృశ్యాలు మనోహరంగా వున్నాయి. పి. గంగాధరరావు నిర్మించిన ఈ చిత్రానికి బి. వి. ప్రసాద్ దర్శకుడు. అన్నపూర్ణాఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా విడుదలైంది. అందరూ నూతన నటీనటులతో నూతన ప్రయోగం చేసిన నిర్మాత అభినందనీయుడు.

— గాంధి.

ఖో టే-సి క్కే

గ్రామ ప్రజలను పీడించుకొని తిరుగుతున్న బందిపోటు దొంగలను ఆరుగురు యువకులు ఏలా నిర్మూలించింది మేవార్‌ఫిల్మ్స్‌వారి "కోటే—సిక్కే"లో చిత్రీకరించారు.

ఫిరోజ్‌ఖాన్, డాని, రంజిత్, సుధీర్, సెయింటాల్, ఆజత్, పూర్వకి రోహాన్ సుల్తానా, ఆల్కా సోధా చాందా ప్రభృతులు ఈ చిత్రంలో నటించారు. దర్శకుడు నరేంద్ర జెడ్ ఏకాకసన్నివేశాన్ని చిత్రీకరించిన తీరు ప్రశంసనీయంగా వున్నది. ఆర్. డి. బర్మన్ సంగీత దర్శకత్వంలో కిషోర్ పాడిన టైటిల్ సాంగ్ బాగున్నది. ఆంధ్రలో మనోహరా పిక్చర్స్ వారు ఈ చిత్రాన్ని విడుదల చేశారు. మంచి అవుట్‌డోర్ దృశ్యాలు, మూడు యుద్ధాలు వున్నాయి.

— వి. ఆర్.

మాడూరిసమస్య

ఒక కప్పు కొరత

(10రూ.లుబహుమతిపొందినలేఖ)

మా వూరి బడికి పైకప్పు లేనందువలన వానాకాలం, వేసవులలో చాలకష్టంగాఉంటోంది.

పంగీపురపు శ్రీనివాసరావు, కేరాఫ్ లోకం నారాయణ, పొప్పరమెట్ల పోస్టు, వయా అగిరిపల్లి, జూజీపేట తాలూకా, కృ. జి.

దినఫలం

13 మే 1974 సోమవారం

శక సం. 1896 వైశాఖ మాసం 23

★ మేషం : ఉద్యోగంలో గౌరవప్రాబల్యాలు బాగుంటాయి. బంధువులకు సహాయంచేస్తారు.

★ వృషభం : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. శుభకార్యాల విషయంలో అనుకూలత అభిస్తుంది.

★ మిథునం : అనవసరమైన వ్యయం చేస్తారు. మీ ప్రయత్నాలకు ఆటంకాలు ఏర్పడతాయి.

★ కర్కాటకం : మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

★ సింహం : మీరు అనుకునేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. వ్యాపారంలో పాటి వారి పోటీ హెచ్చుగుంటుంది.

★ కన్య : వ్యాపారంలో మీరుతలపెట్టాలు అభివృద్ధి అవుతాయి. సోదరుల వ్యవహారాలు బాగుంటాయి. ఆరోగ్యం బాగుంటుంది.

★ తుల : అప్పుల వ్యవహారాల్లో మొగమాటాలు తగ్గుతాయి. మంచి మిత్రులతో కలుస్తారు.

★ వృశ్చికం : ఉద్యోగులకు పనులు జరుగుతాయి. వ్యవహారాలు బాగుంటాయి. ఇంటా బయటా పనులు పెరుగుతాయి.

★ ధనుస్సు : విద్యార్థులకు రంగాల్లో మీ కృషి కనిపిస్తుంది. కొలువులకు ప్రయత్నం గెలుపు.

★ మకరం : మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. బంధు మిత్రులతో కలుస్తారు.

★ కుంభం : ఖర్చు వ్యయం జరుగుతుంది. దైవకార్యాలు చేపడతారు. వస్త్రాలతో శ్రమ కలుగుతుంది.

★ మీనం : వస్త్ర వ్యాపారాలు లాభకరంగా ఉంటాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది.

— మహేష్.

మేం 15నసార్వత్రిక సమ్మెకు పెక్కు సంఘాల మద్దతు

హైదరాబాద్, మే 12: రైల్వేసమ్మె ప్రారంభమై నాలుగవ రోజు పనివారోజులలోను, రైళ్ళరాకపోకలలోను మెరుగుదల వున్నట్టు రైల్వే అధికారులు పేర్కొంటున్నారు. అయితే సమ్మెను పెక్కు ప్రేదు యూనియనులు బలపరుస్తున్నాయి.

రైల్వేసమ్మెకు మద్దతుగా యీ 15వ తేదీన సమ్మెచేయడాన్ని సోషలిస్టు నాయకుడు శ్రీ బదరీవిశాల్‌పిట్టీ, యింకా పలుగురు ట్రేడ్‌యూనియన్ నాయకులు బలపరచారు.

శ్రామిక వర్గం చూస్తూ వూరుకోలేదన్నారు. మే 13న లండన్‌లో ప్రదర్శన జరుపాలని, 15న సమ్మె జరుపాలని కేంద్ర ట్రేడ్‌యూనియన్ సంస్థలు పిలుపునివ్వాలని పి. ఇ. టి. యు. సి. బలపరచింది.

నిన్న ప్రయాణికుల రైలుబండ్లు, గూడ్సు బండ్లు రాకపోకలు సంతృప్తికరంగా సాగాయని దక్షిణమధ్యరైల్వే పేర్కొన్నది. ప్రతి సెక్షనులోను ప్రయాణికుల రైలుబండ్లు నడిచాయి.

హైదరాబాద్—సికింద్రాబాద్ ప్రాంతంలో సబ్‌అర్బన్ రైళ్ళు పూర్తిగా రాకపోకలు సాగించాయన్నారు.

రైల్వేసమ్మెకు మద్దతుగా మే 15న సమ్మె జరుపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ సిబ్బంది సమాఖ్య ప్రధాన కార్యదర్శి బ్యాంకుకు సిబ్బందిని కోరారు.

మే 13న లండన్‌వేళ్ళ ప్రదర్శన జరుపవలసిందిగా వైద్యశాఖ సిబ్బందిని ఎ. ఇ. టి. యు. సి. అనుబంధ వైద్యసంఘం కోరింది.

రైలుబండ్లు రాకపోకలు సాగుతున్నాయన్నా ఎప్పుడు బండ్లు వస్తాయో తెలియక ప్రయాణికులు చేదెపుడవలసి వస్తున్నది. చాలా రైళ్ళు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఢిల్లీ—మద్రాసు జి. టి. ఒకరోజు ఆలస్యం అవుతున్నది.

రైలుబండ్ల రాకపోకలు: బోర్డు అధ్యక్షుని వివరణ

న్యూఢిల్లీ, మే 12 : మే మొదటితేదితో పోల్చినపుడు 65 శాతం ప్రయాణికులరైలు బండ్లు, 60 శాతం గూడ్సుబండ్లు తాము నిన్నటికి నడుపగలుగుతున్నామని రైల్వేవారు పేర్కొంటున్నారు.

మొగల్‌షరాయ్‌మార్షలింగ్‌యార్డులో సరకుల రవాణా మామూలుగా జరిగేదానిలో 45 శాతం ఉన్నదని రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ జేరీ పత్రికా విలేఖరులకుచెప్పారు.

మొగల్‌షరాయ్ వద్ద అన్ని సిబ్బందుకు పనివారు తిరిగి ఎక్కువగా హాజరవుతున్నారన్నారు. నిన్న 60 శాతం మేరకు సరకులు రవాణా మొగల్‌షరాయ్ వద్ద సాగించగలమని రైల్వేవారు భావిస్తున్నారు. ఈ యార్డు ద్వారా ప్రయాణికుల బండ్లు రాకపోకలు కూడా సాగాయన్నారు.

బొంబాయిలో ఓవారు రైళ్ళు ముఖ్యమైన వేళలో 15 నిముషాల వ్యవధిచొప్పున నడిచాయన్నారు. ఇది మామూలు దానిలో ఏడుశాతం మాత్రమే.

కలకత్తాలో సబ్‌అర్బన్‌సర్వీసు సంతృప్తికరంగా నడిచాయన్నారు. కలకత్తా—ఖరగ్‌పూర్ సెక్షనులో కొద్దిచోట్ల విద్యుత్ స్తంభాలు కేబుళ్ళు, రైళ్ళ కంట్రోలు కేబుళ్ళు కత్తిరించినట్లు తెలుస్తున్నది. దూరప్రాంతం రైళ్ళు ఖరగ్‌పూర్ వద్ద నిలిపి వేశారు.

—:o:—

ఆర్థిక విచారణ సంఘం సిఫార్సుల అమలుకు బిల్లులు

న్యూఢిల్లీ, మే 12 : ఆరవ ఆర్థిక విచారణ సంఘం సిఫారసులను అమలు జరిపే మూడు సవరణ బిల్లులకు పార్లమెంటు ఆమోద ముద్రవేసింది.

మూడు బిల్లులపై రాజ్యసభలో జరిగిన చర్చకు ఆర్థిక ఉపమంత్రి శ్రీమతి సుశీలా రోహాటగి సమాధానం చెప్పారు. ఆరవ ఆర్థిక సంఘం సిఫారసుల ననుసరించి రాష్ట్రాలకు కేంద్రం సమ్మతముండి రు. 6872 కోట్లు వెడుతుంది.

అయితే యీ మొత్తం రు. 7099 కోట్లకు పెరిగింది.

డియూనియన్ డ్యూటీస్ ఎక్సైజ, బిల్లు, అదనపు ఎక్సైజు సుంకాలబిల్లు ఎస్టేటు డ్యూటీ సంపత్తి బిల్లు ఈ మూడు సవరణ బిల్లులు.

ఆరవ ఆర్థిక విచారణ సంఘం సిఫారసులపై వ్యతిరేకంగా రాష్ట్రాలు ఏమి తెలియజేయలేదని ఇలా జరుగడం ఇదే మొదలని శ్రీమతి రోహాటగి అన్నారు.

మొజాంబిక్‌లో ఆఫ్రికన్ల మూకుమ్మడి హత్యలు

లిస్బాన్, (పోలెండ్), మే 12 : మొజాంబిక్‌లోని 200 మధ్యలో ఆఫ్రికన్ జాతివారిని పట్టుకున్న దళాలు మూకుమ్మడిగా హత్యచేసినవని, కైదీలను చిత్రహింసలు పెడుతున్నారని, గ్రామాలు తగులబెడుతున్నారని ఆయుధుగురు దక్షిణ క్రైస్తవ మతాధికారులు తెలియజేశారు.

ఆఫ్రికన్ గెరిల్లా యోధుల సమాచారం తెలుసుకోడానికి పిల్లలను ఎలక్ట్రిక్ షాక్ ద్వారా చిత్రహింసలకు గురిచేస్తున్నారని, సమాచారం రాబట్టడానికి ర

భారత్‌కు హాలెండ్ ఋణం

దిహేగ్, మే 12 : భారత్‌కు హాలెండ్ 26 కోట్ల రూపాయల ఋణం మంజూరు చేస్తింది దీన్ని 30 సంవత్సరాలలో రెండు వడ్డీరహితం వడ్డీ పై తిరిగి చెల్లించాలి

రైల్వేసమ్మెపై ప్రభుత్వ వైఖరి: 100 మంది ఎం. పి.ల ప్రశంస

న్యూఢిల్లీ, మే 12 : వందమందికిపైగా పార్లమెంటు సభ్యులు విన్న ఇక్కడ రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాను కలుసుకుని రైల్వే సమ్మె విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ప్రశంసించారు. ప్రభుత్వానికి వారు తమపూర్తి మద్దతును పునరుద్ఘాటించినట్లు తెలిసింది.

మొన్న ప్రతిపక్ష నాయకులలో ప్రధాన మంత్రి జరిపిన సమావేశంలో ప్రతిపాదించబడిన మూడు సూత్రాల పథకాన్ని కార్మిక నాయకులు తిరస్కరించడాన్ని పార్లమెంటు సభ్యులు విమర్శించినట్లుగా తెలిసింది.

సమ్మె నాయకులకు చర్చలద్వారా ఒక పరిష్కారానికి రావడంలో ఆసక్తిలేదని, ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నంచేసి, దేశంలో అవ్యవస్థను వ్యాపింపజేయడమే వారి లక్ష్యమనీ ఈ పథకాన్నివారు తిరస్కరించడంతో ఖచ్చితంగా తేలిపోయినట్లు వారు చెప్పారు.

సమ్మెకు వ్యతిరేకంగా వ్యక్తమవుతున్న ప్రజాభిప్రాయాన్ని నమీకరించవలసిందని రైల్వే మంత్రి పార్లమెంటు సభ్యులకు విజ్ఞప్తి చేశారు. సమ్మె పట్ల ప్రభుత్వం దృఢంగా వ్యవహరించదలచుకున్నదని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ సమ్మె రాజకీయ ఉద్దేశ్యాలతో ప్రారంభించారనీ, కార్మికుల నిజమైన కోరికలతో దీనికి ఏలాంటి సంబంధం లేదనీ చెప్పారు.

రైల్వే సిబ్బందిలో అత్యధిక సంఖ్యాకులు సమ్మెను వ్యతిరేకిస్తున్నందున పరిస్థితి కొద్దిరోజులలోనే మెరుగుపడగలదని శ్రీ మిశ్రా పార్లమెంటు సభ్యులకు చెప్పినట్లు తెలిసింది.

సమ్మెను ఎదుర్కొనడంలో రాష్ట్ర ప్రభుత్వాలు బాగా సహకరిస్తున్నాయనీ, విదేయులైన సిబ్బందికి రక్షణ కల్పిస్తున్నాయనీ కూడా రైల్వే మంత్రి అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశ చరిత్రలో ఈ రైల్వే సమ్మె ఒక మలుపు వంటిదనీ, ప్రజాస్వామ్యాన్ని, దేశ ఆర్థిక వ్యవస్థను ప్రతిభువులుగా నిల్పుకునేందుకు కొన్ని దుష్ట శక్తులు సంఘటితంగా జరుపుతున్న ఈ ప్రయత్నాన్ని సమ్ముచేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదనీ, భవిష్యత్తులో రైళ్లపై సాఫీగా ప్రజాసేవ చేయగలిగేందుకు ఈ సమ్మెను ప్రజలు, ప్రభుత్వమూ సమిష్టిగా ఎదుర్కొనడం జరుగుతుందనీ శ్రీ మిశ్రా తెల్పారు.

సమ్మెవల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి పూర్తిగా తెలుసుననీ, అయితే ఇప్పుడు దీనిని దృఢంగా ఎదుర్కొనకపోయినట్లయితే మళ్లీ మళ్లీ ఇదే పరిస్థితి తారసిల్లగలదనీ రైల్వే మంత్రి అన్నారు.

